సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం । 12 । మే । 2024



వాహనాలు సిద్ధం

సాక్షి, పాడేరు: పాడేరు, అరకు నియోజకవర్గాల్లో పోలింగ్‌కు సంబంధించి రవాణశాఖ వాహనాలు సిద్ధం చేసింది.



ఘనంగా తులసీదళార్చన

విశాఖ: బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి దేవస్థానంలో శనివారం సహస్ర తులసీదళార్చన ఘనంగా నిర్వహించారు.



భక్త జనగిరి

సింహాచలం: వరాహ లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో సింహగిరి భక్తజన సంద్రంగా మారింది.

న్యూస్‌రీల్

పాడేరులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



మాట్లాడుతున్న ఈఈ అప్పారావు,చిత్రంలో చీఫ్ జనరల్ మేనేజర్ రవికుమార్

సాక్షి,పాడేరు: సార్వత్రిక ఎన్నికలు–2024 సందర్భంగా తూర్పు విద్యుత్ పంపిణీ సంస్థ జిల్లా కేంద్రం పాడేరులో కంట్రోల్ రూంను ఏర్పాటైంది. దీనికి ప్రత్యేకాధికారిగా విశాఖలోని ప్రధాన కార్యాలయానికి చెందిన చీఫ్ జనరల్ మేనేజర్ ఏ.రవికుమార్‌ను నియమించారు. ఈ మేరకు పాడేరు ఈఈ అప్పారావుతో కలిసి ఆయన కంట్రోల్ రూమ్ నిర్వహణపై సమీక్షించారు. 24గంటల పాటు కంట్రోల్ రూంలో సిబ్బంది అందుబాటులో ఉంటారని, ఎక్కడ ఎలాంటి విద్యుత్ సరఫరాకు అంతరాయం తలెత్తినా 94906 10026కు ఫోన్ చేయాలని ఈఈ అప్పారావు తెలిపారు. వెంటనే సమస్య పరిష్కరించి సరఫరా పునరుద్ధరణకు తమ సిబ్బంది నిరంతరం కృషి చేస్తారని ఆయన పేర్కొన్నారు.

ఎన్నికల సిబ్బందికి పూర్తిస్థాయిలో సౌకర్యాలు

- జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకుడు వివేకనందన్ ఆదేశం



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకుడు వివేకానందన్, కలెక్టర్ విజయసునీత

సాక్షి,పాడేరు: ఎన్నికల విధులకు హాజరయ్యే అధికారులు,ఉద్యోగులు,సిబ్బందికి పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకుడు కె.వివేకానందన్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. శనివారం పాడేరు డిగ్రీ కళాశాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ ఎం.విజయసునీతతో కలిసి ఆయన పరిశీలించారు. ఏర్పాట్లపై సమీక్షించారు.ఎన్నికల సామగ్రి పంపిణీలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికల అధికారులకు ఎలాంటి ఆసౌకర్యాలు ఉండకూడదన్నారు. వర్షం వచ్చినా ఇబ్బందులు లేకుండా వాటర్ ప్రూఫ్ షామియానాలను ఏర్పాటు చేయాలని సూచించారు.మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలని,ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేసి ఎన్నికల సామగ్రి ఇబ్బందులు తలెత్తకుండా సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. ఈవీఎంలతో ఎన్నికల సిబ్బంది సకాలంలో చేరుకునే విధంగా రవాణా వ్యవస్థను అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుదీకరణ,సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో పద్మావతి, తహసీల్దార్ కళ్యాణ్‌చక్రవర్తి, గిరిజన సంక్షేమశాఖ ఈఈ డీవీఆర్ఎం.రాజు, డీఈఈ అనుదీప్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

13న వేతనంతో కూడిన సెలవు

మహారాణిపేట(విశాఖ): సార్వత్రిక ఎన్నికలు జరిగే ఈ నెల 13న వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. ఈ మేరకు కార్మిక శాఖకు ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఆ రోజు అందరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు సంస్థలు ఉద్యోగులకు, కార్మికులకు అనుమతి ఇవ్వాలని ఆదేశించారు.

- సీతంపేట: కార్మికశాఖ ఏపీ దుకాణాలు, సంస్థల చట్టం 1988 ప్రకారం ఈ నెల 13న దుకాణాలు, సంస్థలకు పెయిడ్ హాలీడే ప్రకటించినట్టు కార్మికశాఖ ఉప కమిషనర్ ఎం.సునీత ఒక ప్రకటనలో తెలిపారు. కార్మిక శాఖ ఆదేశాలను ఉల్లంఘిస్తే ఆయా సంస్థల యజమానులు జరిమానాతో పాటు శిక్షార్హులని పేర్కొన్నారు.

బల్లిగిరికి పోటెత్తిన భక్తులు

అల్లిపురం (విశాఖ): వైశాఖ మాసం మొదటి శనివారాన్ని పురస్కరించుకుని బల్లిగిరికి భక్తులు పోటెత్తారు. తెల్లవారు జాము నుంచి స్వామి దర్శనానికి బారులు తీరారు. ఆలయ అర్చకుడు గొడవర్తి రఘునాథాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి తెల్లవారు జాము నుంచి విశేష పూజలు చేసి భక్తులకు దర్శనాలు కల్పించారు. ఈ ఏడాది మొదటి ఫలం మామిడి పండ్లను భక్తులు స్వామివారికి భారీ ఎత్తున సమర్పించుకున్నారు. ఆలయ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేసి భక్తుల గోత్రనామాలతో సహస్ర నామాభిషేకాలు చేశారు. సాయంత్రం స్వామి వారికి వివిధ హారతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ప్రశాంతంగా.. పకడ్బందీగా..

సార్వత్రిక ఎన్నికల్లో మరో కీలకఘట్టమైన ప్రచార పర్వం ముగియడంతో సోమవారం పోలింగ్ నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలింగ్ అనంతరం ఈవీఎంలను హెలికాప్టర్‌లో తరలించేలా విస్తృత ఏర్పాట్లు చేసింది.

- సార్వత్రిక ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు
- జిల్లావ్యాప్తంగా 1021 పోలింగ్ కేంద్రాలు
- 85 అత్యంత, 610 సమస్యాత్మక కేంద్రాల గుర్తింపు
- 695 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్
- 5400 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు
- ఆరు పోలింగ్ కేంద్రాల నుంచి ఈవీఎంల తరలింపునకు నాలుగు హెలికాప్టర్ల వినియోగం
- ఉదయం ఏడు నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్
- 85 శాతానికి పోలింగ్ పెంపు లక్ష్యం
- జిల్లా ఎన్నికల అధికారి విజయ సునీత



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి విజయ సునీత, చిత్రంలో ఎస్పీ తుహిన్ సిన్హా

సాక్షి,పాడేరు: జిల్లాలో ఈనెల 13న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.విజయ సునీత తెలిపారు. ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి ఎస్పీ తుహిన్‌సిన్హాతో కలిసి శనివారం కలెక్టరేట్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని రంపచోడవరం, పాడేరు,అరకువ్యాలీ నియోజకవర్గాల పరిధిలో 1021 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో మొత్తం 7,71,193 మంది ఓటర్లలో అత్యధికంగా మహిళలు 4.34 లక్షల మంది ఉన్నారన్నారు.

172 సెక్టార్‌లుగా విభజన

జిల్లాలోని మూడు నియోజకవర్గాలను 172 సెక్టార్లుగా విభజించి 190 మంది సెక్టోరియల్ అధికారులను నియమించినట్టు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ అధికారులు, ఇతర సిబ్బందికి రెండు విడతలుగా ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇచ్చినట్టు ఆమె పేర్కొన్నారు. పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అరకు తహసీల్దార్ కార్యాలయం, రంపచోడవరం ఆశ్రమ పాఠశాలల్లో ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు ఏర్పాటుచేశామన్నారు.

నేడు ఈవీఎంల తరలింపు

పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు, సిబ్బందిని ఆదివారం ఉదయం నుంచి తరలింపు ప్రక్రియ చేపడుతున్నట్టు కలెక్టర్ తెలిపారు. పాడేరు, అరకులోయకు సంబంధించి పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల,రంపచోడవరం నియోజకవర్గానికి రంపచోడవరంలో ఈవీఎంల రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటుచేశామన్నారు. జిల్లాలో 610 సమస్యాత్మక, 85 అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. మూడు నియోజకవర్గాల పరిధిలో 695 పోలింగ్ కేంద్రాలలో వెబ్‌కాస్టింగ్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. విశాఖపట్నంకు చెందిన 200 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించామని పేర్కొన్నారు.

సాయంత్రం 4 వరకు పోలింగ్

జిల్లాలో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు మాత్రమే పోలింగ్ జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. గత ఎన్నికల కన్నా పోలింగ్ శాతం పెంచేందుకు గ్రామస్థాయిలో ఓటర్లకు అవగాహన కల్పించామని తెలిపారు. ఈ సారి 85శాతంకు పోలింగ్ పెంచే లక్ష్యం మేరకు ఏర్పాట్లు చేశామన్నారు. ముందుగా లోక్‌సభకు, తరువాత అసెంబ్లీ స్థానానికి ఓటు హక్కు కల్పిస్తున్నామన్నారు. కొత్తగా ఓటు నమోదు చేసుకున్న యువతీ,యువకులు కూడా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

గుర్తేడు, పాతకోటకు హెలికాప్టర్లు

రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని అత్యంత సమస్యాత్మకమైన గుర్తెడు, పాతకోట ప్రాంతాల్లోని ఆరు పోలింగ్ కేంద్రాలకు సంబంధించి నాలుగు హెలికాప్టర్లను వినియోగిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ అనంతరం ఈవీఎంలను వాటి ద్వారా రంపచోడవరం స్ట్రాంగ్ రూమ్‌కు తరలిస్తామని తెలిపారు.

పోలింగ్‌కు పటిష్ట బందోబస్తు: ఎస్పీ తుహిన్ సిన్హా

జిల్లాలో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు 5,400మంది సీఆర్‌పీఎఫ్, ఏఆర్, ఏపీఎస్పీ,గ్రేహౌండ్స్ పోలీసులతో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామని ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. 695 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో భద్రతా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయడమే కాకుండా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయన్నారు. సమాచార సేకరణకు సిగ్నల్ లేని చోట వీహెచ్‌ఎఫ్ సెట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఉంటుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలుజేస్తున్నామని, ఇప్పటికి 24 కోడ్ ఉల్లంఘన కేసులు నమోదు చేసి, చురుగ్గా దర్యాప్తు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు.జిల్లాలో 4,776 లీటర్ల నాటు సారా, 2740లీటర్ల మద్యం, 2,424కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నాలుగు నగదు కేసులు నమోదయ్యాయని, 15మంది అభ్యర్థులకు సెక్యూరిటీ కల్పించామన్నారు. బయట వ్యక్తులు అనధికారికంగా అతిథి గృహాల్లో ఉంటే చర్యలు తీసుకుంటామని ఎస్పీ తుహిన్ సిన్హా హెచ్చరించారు.

ముగిసిన ప్రచార పర్వం



సీకరిలో ప్రచారం నిర్వహిస్తున్న అరకు పార్లమెంట్ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ గుమ్మా తనూజరాణి

- దూసుకుపోయిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు
- వాడవాడలా ప్రజలతో మమేకం

సాక్షి,పాడేరు: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ప్రచార పర్వం శనివారం సాయంత్రంతో ముగిసింది. గ్రామగ్రామాన వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు, పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అరకు పార్లమెంట్ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ తనూజారాణి, పాడేరు, అరకులోయ, రంపచోడవరం అసెంబ్లీ అభ్యర్థులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు, రేగం మత్స్యలింగం, నాగులపల్లి ధనలక్ష్మి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన, చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంను చేసేందుకు ఫ్యాన్‌గుర్తుపై ఓటేసి తమను గెలిపించాలని వారు కోరారు. అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, ఉమ్మడి విశాఖ జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పాడేరు, అరకులోయ ఎమ్మెల్యేలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, చెట్టి పాల్గుణ, ఎమ్మెల్సీలు కుంభా రవిబాబు,అనంతబాబు, అరకులోయ,పాడేరు పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతిదేవి,కె.శ్రీకాంత్‌రాజు, పీలా వెంకటలక్ష్మి కూడా వాడవాడలా వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. పోలింగ్ శాతం పెంపునపై వీరంతా దృష్టి సారించారు.

వైఎస్సార్‌సీపీ విజయం తథ్యం: పాడేరు అసెంబ్లీ అభ్యర్థి విశ్వేశ్వరరాజు

పాడేరు : సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అఖండ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని పాడేరు అసెంబ్లీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. మండలంలోని డి.గొందూరు పంచాయతీ వాకపల్లి, బొడ్డుమామిడి గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా వెళ్లి ఐదేళ్ల పాటు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు.



వాకపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు

సంక్షేమ ఫలాలు మరింతగా కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. 2014 ఎన్నికల్లో నమ్మి ఓట్లేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలను మోసం చేసి రూ.కోట్లకోసం కక్కుర్తి పడి పార్టీ ఫిరాయించిన టీడీపీ అభ్యర్థి గిడ్డి ఈశ్వరిని చిత్తుగా ఓడించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సీదరి రాంబాబు, సర్పంచ్ వంతాల రాంబాబు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



మారేడుమిల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రంపచోడవరం అసెంబ్లీ అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి

మళ్లీ విజయం తథ్యం: రంపచోడవరం అసెంబ్లీ అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి

మారేడుమిల్లి : సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమని రంపచోడవరం ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆమె శనివారం ఆమె మారేడుమిల్లిలో ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి రంపచోడవరం ఎమ్మెల్యేగా తనను, అరకు ఎంపీగా తనూజారాణిని గెలిపించాలని కోరారు. చంద్రబాబు అమలుకాని హామీలను నమ్మి మరోసారి మోసపోవద్దన్నారు. ఎంపీపీ సార్ల లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీ బాబు,పార్టీ మండల కన్వీనర్ సత్తి సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ లక్కొండ రవికుమార్, కోఆప్షన్ సభ్యుడు గురుకు ధర్మరాజు, జేసీఎస్ కన్వీనర్ గొర్లె అనిల్ ప్రసాద్ (బాబీ), ఏఎంసీ డైరెక్టర్ దూడ స్మిత్, సున్నంపాడు ఎంపీటీసీ అనిల్ పాల్గొన్నారు.

గిరిజన ప్రాంత అభివృద్ధికి కృషి: ఎంపీ అభ్యర్థి తనూజారాణి



ముంచంగిపుట్టులో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో అరకు ఎంపీ అభ్యర్థి గుమ్మ తనూజారాణి

ముంచంగిపుట్టు: అరకు అసెంబ్లీ అభ్యర్థిగా రేగం మత్స్యలింగం, ఎంపీగా తనను గెలిపించాలని అరకు వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి గుమ్మ తనూజారాణి కోరారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఉమ్మడి విశాఖ జెడ్పీ చైర్‌పర్సన్, అరకు ఎన్నికల పరిశీలకురాలు జల్లిపల్లి సుభద్ర ఆధ్వర్యంలో శనివారం పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నేతలు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎంపీగా గెలిపిస్తే మీ నమ్మకాన్ని వమ్ముచేయకుండా గిరిజన ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనతోపాటు అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగంను గెలిపించాలని కోరారు. అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్‌ఎంపీపీ సిరగం భాగ్యవతి, పార్టీ మండల అధ్యక్షులు పాంగి పద్మారావు, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ అరబిరు జగబంధు,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వెంగడ రమేష్ , వి.కొండలరావు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకే ఉత్తరాంధ్ర యాతల మద్దతు

తాటిచెట్లపాలెం (విశాఖ): ఉత్తరాంధ్రలో యాతల డిమాండ్లను సాధించుకునే కార్యక్రమంలో భాగంగా తామంతా సైద్ధాంతికంగా వైఎస్సార్‌సీపీకి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఉత్తరాంధ్ర యాత సంక్షేమ, సాంస్కృతిక సేవా సంఘం అధ్యక్షుడు పిల్లి సూకరాజు తెలిపారు. శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడు సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలోని 31 వేల జనాబా కలిగిన యాతలకు ఏటా రూ.45 కోట్ల నుంచి రూ.50 కోట్ల లబ్ధి చేకూర్చారని, వైఎస్సార్ బీమా కింద రూ.10 లక్షల మంజూరు చేసిన ఏకైక సీఎం జగన్ అని అభినందించారు.

ఈదురుగాలులతో భారీ వర్షం

- రోడ్డుపై కూలిన వృక్షం



వణకరాయి వద్ద రోడ్డుకు అడ్డంగా కూలిన భారీ వృక్షం

రాజవొమ్మంగి: మండలంలో శనివారం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. రోడ్డుకు అడ్డంగా పలు చోట్ల చెట్లు, కొమ్మలు విరిగిపడ్డాయి. అమీనాబాద్ పంచాయతీ వణకరాయి వద్ద భారీ వృక్షం విద్యుత్‌లైన్‌పై కూలడంతో సరఫరా నిలిచిపోయింది.

ట్రయల్ రన్



రంపచోడవరం నియోజకవర్గంలో పోలింగ్ ముగిసిన తరువాత ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించేందుకు హెలికాప్టర్ వినియోగించనున్నారు. దీనిలో భాగంగా అధికారులు శనివారం ట్రయల్ రన్ నిర్వహించారు. విశాఖపట్నం నుంచి వచ్చిన హెలికాప్టర్ రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలోని హెలిప్యాడ్ వద్ద ల్యాండ్ అయింది. అనంతరం ఇక్కడ నుంచి గుర్తేడులో ఏర్పాటుచేసిన రెండు హెలిప్యాడ్ల వద్దకు చేరుకుంది. అక్కడ ల్యాండ్ అయిన కాసేపటికి విశాఖపట్నం వైపు వెళ్లిపోయింది.

– రంపచోడవరం/మారేడుమిల్లి

పొల్లూరుకు మరింత పవర్

తెలుగు రాష్ట్రాల్లో ఏడాది పొడవునా విద్యుత్ ఉత్పత్తి చేసే అతిపెద్ద ప్రాజెక్టు పొల్లూరు జలవిద్యుత్ కేంద్రం మరో మైలురాయిని అధిగమించనుంది. 460 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం ఉన్న ఈ ప్రాజెక్టు 690 మెగావాట్ల స్థాయి పెంపునకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రూ.543 కోట్లు వెచ్చించారు. ఈ నిధులతో చేపట్టిన పనులు ఏడాది వ్యవధిలో పూర్తికానున్నాయి. శ్రీశైలం, సాగర్ దీని కన్నా పెద్ద ప్రాజెక్టులు అయినప్పటికీ విద్యుత్ ఉత్పత్తి ఏడాది పొడవునా జరగదు. అందువల్ల తెలుగు రాష్ట్రాల్లో ఈ ప్రాజెక్టుకు ప్రత్యేక గుర్తింపు ఉంది.

- చురుగ్గా జలవిద్యుత్ కేంద్రం ఉత్పత్తి సామర్థ్యం పెంపు పనులు
- రూ.543 కోట్లు వెచ్చించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం
- 460 మెగావాట్ల నుంచి 690కు పెంపు
- మరో ఏడాదిలో పూర్తి కానున్న ఆధునికీకరణ
- తెలుగు రాష్ట్రాల్లో అతి పెద్ద ప్రాజెక్ట్‌గా గుర్తింపు

రంపచోడవరం/మోతుగూడెం: పొల్లూరు జలవిద్యుత్ కేంద్రం ఆధునికీకరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. గత ప్రభుత్వాలు ఈ ప్రాజెక్టు అభివృద్ధిపై తీవ్ర నిర్లక్ష్యం చేశాయి. సమస్యను గుర్తించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు రూ.543 కోట్లు వెచ్చించి పనులు చేపట్టారు.



కెనాల్ స్థాయి పెంపునకు కాంక్రీట్ పనుల



వాల్ హౌస్ - పవర్ హౌస్ అండర్ గ్రౌండ్ టన్నెలకు మధ్య ఏర్పాటుచేస్తున్న పెన్‌స్టాక్ పైపులైను

690 మెగావాట్లకు పెరగనున్న ఉత్పత్తి

జలవిద్యుత్ కేంద్రంలో ఒకొక్కటి 115 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం గల నాలుగు యూనిట్లు సేవలు అందిస్తున్నాయి. వీటిలో ఒకటి, రెండు యూనిట్లను 1975లో రష్యా సాంకేతిక పరిజ్ఞానంతో, మూడు, నాలుగు యూనిట్లను బీహెచ్‌ఈఎల్ ఆధ్వర్యంలో 1977లో నిర్మించారు. అయితే ప్రాజెక్టు నిర్మాణ సమయంలోనే ఆరు యూనిట్లు ఏర్పాటుకు తగ్గట్టుగా జలవిద్యుత్ కేంద్రాన్ని రూపకల్పన చేశారు. మూడు, నాలుగు యూనిట్ల పక్కన మరో రెండు యూనిట్లు నిర్మించేలా రూపకల్పన చేశారు. కొత్తగా నిర్మించనున్న 5,6 యూనిట్లను కూడా ఒకొక్కటి 115 మెగా వాట్ల సామర్థ్యంతో నిర్మిస్తున్నారు. దీంతో 460 మెగావాట్ల ఉన్న ఉత్పత్తి సామర్థ్యం 690 మెగావాట్లకు పెరుగుతుందని జెన్‌కో అధికారవర్గాలు తెలిపాయి.

పెన్‌స్టాక్ పైపులైన్ పనులు ప్రారంభం

ఏడాది క్రితం నుంచి ఆధునికీకరణ పనులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం వాల్ హౌస్ నుంచి పవర్ హౌస్ అండర్ గ్రౌండ్ టన్నెలకు రెండు పెన్‌స్టాక్ పైపులైన్లు ఉన్నాయి. కొత్తగా ఏర్పాటుకానున్న 5,6 యూనిట్లకు సంబంధించి పెన్‌స్టాక్ పైపులైన్ ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. ఇవి పూర్తవడానికి ఏడాది పట్టే అవకాశం ఉంది. పవర్ హౌస్‌లో యూనిట్లకు సంబంధించి బీహెచ్‌ఈఎల్ నుంచి డిజైన్ మూడు నెలల్లో వచ్చే అవకాశం ఉంది. వీటి నిర్మాణ పనులు కూడా పూర్తికావడానికి ఏడాది పట్టవచ్చని జెన్‌కో అధికారులు భావిస్తున్నారు. ఈ పనులు పూర్తయి ఆరు యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం కావడానికి సుమారు ఏడాదిన్నర వ్యవధి పట్టవచ్చని వారు చెబుతున్నారు.

పవర్ కెనాల్ సామర్థ్యం పెంపు..

ప్రాజెక్ట్‌లో ఉత్పత్తి అనంతరం విడుదలయ్యే పవర్ కెనాల్ సామర్థ్యం 500 మీటర్ల పొడవునా పెంచే పనులు చురుగ్గా జరుగుతున్నాయి. సుమారు 10 మీటర్ల లోతు ఉన్న పవర్‌కెనాల్‌ను అదనంగా ఆరు మీటర్ల లోతు పెంచుతున్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయితే విద్యుత్ కొనుగోలు భారం ప్రభుత్వానికి తగ్గుతుంది.

చౌకగా ఉత్పత్తి

ఒక యూనిట్ థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేయడానికి రూ.7 నుంచి రూ.8 వరకు ఖర్చవుతుంది. జలవిద్యుత్ ఆధారంగా జరుగుతున్న విద్యుత్ ఉత్పత్తికి 80 నుంచి 90 పైసలు వరకు ఖర్చవుతుంది. దీనివల్ల ఇతర రాష్ట్రాల ప్రాజెక్టులపై ఆధారపడాల్సిన అవసరం ఉండకపోవడమే కాకుండా ప్రభుత్వానికి ఆర్థిక ప్రయోజనం కూడా చేకూరుతుంది.



చురుగ్గా జరుగుతున్న 5,6 యూనిట్ల పెన్‌స్టాక్ పైపులైన్ పనులు

వచ్చే ఏడాదికల్లా పూర్తి చేస్తాం

అదనపు యూనిట్ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పరిస్థితులు అన్ని అనుకూలిస్తే వచ్చే ఏడాది కల్లా పూర్తి కావొచ్చని అంచనాతో ఉన్నాం. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వేగవంతం చేస్తున్నాం. కెనాల్ స్థాయి పెంపు పనులు చేపట్టాం

– బి.శ్రీధర్, చీఫ్ ఇంజినీరు, ఏపీ జెన్‌కో, మోతుగూడెం

డెవలప్‌మెంట్ వాచ్

సేవాలయాలు భేష్



చోడవరం సచివాలయాన్ని రూ.42లక్షలతో నిర్మించారు. ఈ సచివాలయం ద్వారా సుమారు ఆరు గ్రామాలకు చెందిన నాలుగు వేల మంది సేవలు పొందుతున్నారు.



బూదరాళ్లలో గ్రామ సచివాలయాన్ని రూ.40లక్షలతో నిర్మించారు. ఈ సచివాలయం పరిధిలో 8 గ్రామాలకు చెందిన సుమారు 2500 మంది సేవలందుతున్నారు.



తుమ్మల సచివాలయాన్ని రూ.40లక్షలతో నిర్మించారు. సుమారు ఆరు గ్రామాలకు చెందిన రెండు వేల మందికి సేవలందుతున్నాయి.



అనంతగిరి మండల కేంద్రంలోని రూ.45 లక్షలతో నిర్మించిన సచివాలయంతో 14 గ్రామాలకు చెందిన 2376 మందికి సేవలు అందుతున్నాయి.



సుజనకోట పంచాయితీ కేంద్రంలో రూ. 48లక్షలతో గ్రామ సచివాలయాన్ని నిర్మించారు. ఈ సచివాలయం ద్వారా సుమారు 10 గ్రామాలకు చెందిన 2026 మంది సేవలు పొందుతున్నారు

పాడేరు/అనంతగిరి/రంపచోడవరం: గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది ఈ నా నుడిని నిజం చేసి చూపించారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. వైఎస్సార్‌సీఈప అధికారంలో వచ్చిన కొద్ది నెలల్లోనే గ్రామ సచివాలయ వ్యవస్థను స్థాపించారు. ప్రతి రెండు వేల జనాభకు ఒక గ్రామ సచివాలయం స్థాపించారు. గ్రామ సచివాలయాల్లో స్థానిక నిరుద్యోగ యువతకు శాశ్వత ఉద్యోగ అవకాశాలు కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులకు చేకూరుతోంది. గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో ప్రజలు మండల కేంద్రాలకు వెళ్లే బాధ తప్పింది. ఒక్కో గ్రామ సచివాలయాన్ని రూ. 40 లక్షలతో నిర్మించారు. చెంతకే ప్రభుత్వ సేవలు అందుతుండడంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట



పలకజీడిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



కొయ్యూరులో ఇంటింటా ప్రచారం చేస్తున్న మహిళలు

కొయ్యూరు: కొయ్యూరులో వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించుకుందామన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీగా తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యేగా మత్స్యరాస విశ్వేశ్వరరాజును గెలిపించాలని కోరారు.

నాయకులు సురబోయిన సత్యారావు, లాలం శేఖర్, సురేడ్డి నరసింహమూర్తి, ఎస్ సతీష్,వాసా కృష్ణ రాజు,మోహన్,రమణ, పొడగాల రామచంద్ర,అక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారాలు తగవు

మండలంలోని యు.చీడిపాలెం పంచాయతీ పలకజీడిలో మొత్తం 126 మంది ఓటర్లు ఉండగా.. 430 మంది తమ పార్టీలో చేరినట్టు టీడీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని సర్పంచ్ దడాల రమేష్ చెప్పారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ మన్యంలో వైఎస్సార్‌సీపీకి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక టీడీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. మన్యంలో టీడీపీకి ప్రజాదరణ కరువైందన్నారు. ఈ కారణంగా ఆ పార్టీకి చెందిన వారికే కండువాలు వేసి పార్టీలో చేరుతున్నట్టు చూపిస్తున్నారని, ఇది సిగ్గుచేటు చర్య అని అన్నారు. టీడీపీ ప్రచారానికి పెద్దలు రాకపోవడంతో చిన్న పిల్లలతోనే ప్రచారం ర్యాలీ చేయడం దారుణమన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులకు కండువా వేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు చిచ్చడి మురళి, వైస్ ఎంపీపీలు సుధాకర్, అర్జున్, నాయకులు

చింతూరు: మండలంలోని నర్సింగపేటలో టీడీపీకి చెందిన 60 కుటుంబాలు శనివారం జెడ్పీటీసీ సభ్యుడు చిచ్చడి మురళి, వైస్ ఎంపీపీలు మేడేపల్లి సుధాకర్, యడమ అర్జున్, ఎంపీటీసీ సభ్యుడు సున్నం నాగరాజు, సర్పంచ్ పాయం చంద్రయ్య, పీఏసీఎస్ చైర్మన్ శ్యామల విజయ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి నాయకులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన పలువురు మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో సైతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నారన్నారు. సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఉందని స్పష్టం చేశారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేస్తామన్నారు. ఏడుగురాళ్లపల్లి సర్పంచ్ సవలం సత్తి బాబు, ఉప సర్పంచ్ కరక వెంకటేష్, ఎస్టీ సెల్ కన్వీనర్ పీసం పొదయ్య, సీతయ్య పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో సున్నం లక్ష్మయ్య, సున్నం రాజులు, వీరమ్మ, వెంకమ్మ, రామమ్మ, ధర్మమ్మ తదితరులున్నారు.

శివారు ప్రాంతాల్లోనూ అభివృద్ధి పరవళ్లు



కడుతులలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు: రాష్ట్రంలో సీఎం జగనన్న జనరంజక పాలనను అందిస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్.అరకు వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ ఎన్నికల పరిశీలకురాలు జల్లిపల్లి సుభద్ర అన్నారు.మండలంలో గల పనసపుట్టు పంచాయితీ కడుతుల గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారం జెడ్పీ చైర్ పర్సన్ సుభద్ర నిర్వహించారు.ఇంటింటికీ వెళ్లి 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా మత్స్యలింగం, ఎంపీగా తనూజరాణిలను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ అభివృద్ధి కోసం వైఎస్సార్‌సీపీని గెలిపించాలని,సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో అరకు అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నిచిలిందన్నారు. చంద్రబాబు మాటలను ఎవరూ నమ్మే పరిస్థితి లేదన్నారు. జగనన్న ప్రభుత్వం చేపట్టిన నాడు నేడు, అమ్మ ఒడి, రైతు భరోసా, వైఎస్సార్ చేయూత వంటి పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు పద్మారావు, జేసీఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ జగబంధు, ఎంపీటీసీ సభ్యురాలు కమల, నాయకుడు మత్స్యలింగం పాల్గొన్నారు.

రహదారులు జలమయం

హుకుంపేట/చింతపల్లి రూరల్/రాజవొమ్మంగి: అల్లూరి జిల్లాలోని శనివారం పలు చోట్ల భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం వల్ల పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రహదారులు జలమయమయ్యాయి. గెడ్డలు పొంగి ప్రవహించాయి. పొలాల్లో వర్షపునీరు చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఉక్కపోతతో అల్లాడిన గిరిజనులకు ఒక్కసారిగా వాతావరణం చల్లబడి వర్షం కురవడంతో అందరూ సేదతీరారు.

ప్రైవేట్‌కు దీటుగా..

సర్కారు బడులు



ఉత్తమ ర్యాంకు సాధించిన జీకే వీధి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల



పదో తరగతి విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇస్తున్న అధికారులు

- 'పది'లో విద్యార్థుల ప్రభంజనం
- సత్ఫలితాలిస్తున్న ప్రభుత్వ కృషి
- ప్రత్యేక తరగతుల నిర్వహణతో ఉత్తమ ఫలితాలు

చింతూరు: 585, 577, 571, 570, 566, 564, 563 మార్కులతో టాప్ ర్యాంకులు. ఈ ర్యాంకులు సాధించింది లక్షలు వెచ్చించి కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులవి కావు... ఉచితంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించిన పేదింటి విద్యార్థులవి. ఈ ఏడాది జిల్లాలో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ప్రయివేటు పాఠశాలలకు దీటుగా మార్కులు సాధించి తమ సత్తా చాటుకున్నారు. జిల్లాలో ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు సంబంధించి 255 పాఠశాలలకు చెందిన 10,822 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 9,843 మంది పాసయ్యారు. రాష్ట్రస్థాయిలో అల్లూరి జిల్లా 90.95 శాతం ఉత్తీర్ణత సాధించింది. జిల్లాలో 606 మంది విద్యార్థులకు 500కు పైగా, 3,749 మంది 400కు పైగా, 4,418 మంది 300కు పైగా మార్కులు సాధించారు.

వంద రోజుల కార్యాచరణ

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తొలిమెట్టు అయిన పదో తరగతి పరీక్షా ఫలితాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందుకోసం విద్యాశాఖ అధికారులు వంద రోజుల ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా వారికి సబ్జెక్టుల వారీగా ప్రత్యేక తర్ఫీదునిచ్చారు. పదో తరగతి విద్యార్థులను సామర్థ్యం ఆధారంగా గ్రేడ్‌ల వారీగా విభజించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు సబ్జెక్ట్ టీచర్లను కేటాయించి సిలబస్ పూర్తి చేసేలా చర్యలు చేపట్టారు. డిస్ట్రిక్ట్ కామన్ ఎక్జామినేషన్ బోర్డు(డీసీఈబీ) ఆధ్వర్యంలో మోడల్ పేపర్ల ద్వారా పరీక్షలు నిర్వహించి వారు మంచి మార్కులు సాధించేలా తర్ఫీదునిచ్చారు. సాయంత్రం 4.30 నుంచి 5.30 వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పాఠాలు బోధించారు. బాగా చదివే విద్యార్థులు, చదువులో వెనుకబడిన విద్యార్థులను సంయుక్తంగా ఐదుగురితో కూడిన గ్రూపులు ఏర్పాటుచేసి చదువుకునేలా చర్యలు చేపట్టారు. దీంతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటుచేసి వారి పిల్లలు ఇళ్లవద్ద కూడా చదువుకునేలా అవగాహన కల్పించారు. దీంతో విద్యార్థుల్లో పఠనాశక్తి పెరిగి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు దోహద పడిందని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

నాడు-నేడుతో విప్లవాత్మక మార్పులు

ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న గోరుముద్ద వంటి పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం నాడు-నేడు పథకం ద్వారా విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చేపట్టింది. నాడు-నేడు ద్వారా పాఠశాలల్లో చేపట్టిన మౌలిక వసతుల కల్పనతో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఏర్పడి నాణ్యమైన విద్య అందిందని తద్వారా విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధనకు తోడ్పడిందని చెప్పవచ్చు. పాఠశాలల్లో ఇంగ్లిషు మీడియం, ల్యాబ్‌లు, డిజిటల్ బోర్డుల ద్వారా బోధన, ఫర్నీచర్, విద్యుదీకరణ వంటి సౌకర్యాలు కల్పించడంతో విద్యార్థులు విద్యపై దృష్టి సారించేందుకు దోహదపడిందని ఉపాధ్యాయులు తెలిపారు.

ప్రత్యేక పర్యవేక్షణతోనే సాధ్యం



విద్యాశాఖ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థుల చదువుపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టడంతో ఈ ఏడాది జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధ్యమయ్యాయి. ఉపాధ్యాయుల కృషితో పాటు నాడు-నేడు ద్వారా పాఠశాలల్లో చేపట్టిన మౌలిక సౌకర్యాలు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేందుకు దోహదపడింది.

– బి.గౌరీశంకర్, డీఈవో, పాడేరు

ఉత్తమ బోధన



కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా ఉత్తమ విద్యాబోధన అందిస్తున్నారు. నాడు- నేడుతో పాఠశాలల రూపురేఖలు మారడంతో పాటు మౌలిక సౌకర్యాలు కల్పించారు. నాణ్యమైన విద్య లభించడంతో పదో తరగతిలో 585 మార్కులు సాధించాను. జిల్లా టాపర్‌గా నిలవడం ఎంతో ఆనందంగా వుంది.


– కిల్లో ధారమణి, జిల్లా టాపర్, జీకేవీధి

శాస్త్రవేత్త కావాలని ఉంది



ప్రభుత్వ పాఠశాలల్లో గతంలో కంటే సౌకర్యాలు ఎంతో మెరుగుపడ్డాయి. ప్రభుత్వ కృషితో నాణ్యమైన విద్య అందుతోంది. వివిధ పథకాల ద్వారా ప్రభుత్వం ప్రయివేటు పాఠశాలలకు దీటుగా విద్య అందిస్తోంది. దీంతో విద్యపై దృష్టి సారించి 570 మార్కులు సాధించాను. భవిష్యత్తులో శాస్త్రవేత్తం కావాలని ఉంది.

– వేలు వసుంధర, జెడ్పీహెచ్‌ఎస్, చింతూరు



భూమికి భద్రత.. యజమానికి భరోసా

చంద్రబాబు.. అబద్ధాలకు బ్రాండ్.. ఒక అబద్ధాన్ని పదేపదే **చెప్పడం.. దానికి పచ్చ మీడియా** చంద్రబాబు చెప్పింది నిజమేనంటూ కథనాలు రాయడం ఇదం**తా ఓ స్క్రిప్ట్ ప్రకారం జరుగుతున్న** కుట్ర. చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలు ఈనాటివి కావు. సోష**ల్ మీడియా లేని కాలంలో పత్రికలు,** వార్తా చానళ్లనే ప్రజలు ఎక్కువగా విశ్వసించేవారు. అందుకే చం**ద్రబాబు రాజకీయాల్లోకి అడుగుపెట్ట**గానే మీడియా సంస్థలను తన గుప్పెట్లో పెట్టుకున్నాడు. విజన**రీ లీడర్‌నని ప్రజలను చంద్రబాబు** గుడ్డిగా నమ్మించాడు. అన్ని రోజులు మనవి కావు. వాస్తవాలు **చెప్పే మీడియా ఒకటుంటుందని** పాపం చంద్రబాబు కలలో కూడా ఊహించి ఉండడు. అందుకే చంద్రబాబు చెప్పే శ్రీరంగనీతులను ప్రజలు ఇప్పుడు విశ్వసించడం లేదు. అయినప్పటికీ నరనరాల్లో కాలకూట విషయం నింపుకున్న చంద్రబాబు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై కుట్రలు పన్నుతూనే ఉన్నాడు. తాజాగా 'ల్యాండ్ టైట్లింగ్ 'యాక్ట్ విషయంలో చంద్రబాబు, పచ్చ మీడియా దుష్ప్రచారానికి తెర తీసింది.

- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై పరాకాష్టకు చేరిన పచ్చ పైత్యం
- ప్రజలను గందరగోళానికి గురి చేసేలా చంద్రబాబు కుట్రలు
- పొగిడిన నోళ్లతోనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై నిస్సిగ్గుగా దుష్ప్రచారం
- చంద్రబాబును గద్దెనెక్కించడానికి పచ్చ పత్రికల తప్పుడు కథనాలు
- చట్టంతో పక్కాగా భూ హక్కులు అంటున్న న్యాయ నిపుణులు
- భూ వివాదాలకు చెక్.. భూ యజమానులకు రక్షణ, బీమా..

విశాఖ సిటీ/విశాఖ లీగల్:

భూములకు రిజిస్ట్రేషన్లు చేసి డాక్యుమెంట్లు యజమానులకు ఇవ్వరా? తెల్ల కాగితాలపై రిజిస్ట్రేషన్లు చేసేస్తారా? ప్రజల ఆస్తులను ప్రభుత్వం కాజేస్తుందా? 'ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్' విషయంలో చంద్రబాబు, పచ్చ మీడియా ఈ తరహా దుష్ప్రచారాన్ని ఎందుకు చేస్తోంది? నిజం గడప దాటే లోపే అబద్ధం ఊరంతా చుట్టేస్తుందన్న నానుడిని చంద్రబాబు అండ్ కో బాగా వంటపట్టించుకుంది. ఒక అబద్ధాన్ని పదే పదే జనాలపై రుద్దితే.. నిజమనుకుంటారని పచ్చ మీడియా నిస్సిగ్గుగా విషపు రాతలతో అసలు వాస్తవాన్ని సమాధి చేస్తోంది. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ద్వారా రైతుల భూములకు భద్రత అని నాలుగు నెలల కిందటే ప్రశంసిస్తూ చానళ్లలో ప్రసారం చేసిన పచ్చ మీడియాకు.. ఈ యాక్ట్ రైతులకు వరమంటూ అసెంబ్లీ సాక్షిగా అభివర్ణించిన టీడీపీ ఎమ్మెల్యేలకు.. ఎన్నికల దగ్గర పడే సరికి ఎందుకు అక్రమమైన చట్టంగా మారిపోయిందన్న విషయాన్ని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఎన్నికల్లో నేరుగా ఢీ కొట్టలేక.. ఏడు పదుల వయసులో చంద్రబాబు పచ్చి అబద్ధాలతో ప్రజల్లో గందరగోళం సృష్టించి.. మోసం చేసి అధికారంలోకి రావాలని కుట్ర చేస్తున్నారు. చంద్రబాబును గద్దెనెక్కించడానికి పచ్చ పత్రికలు, మీడియా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై తప్పుడు కథనాలు రాస్తూ.. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి.. ప్రభుత్వంపై బురదజల్లుతున్నాయి. అయితే ఈ కొత్త చట్టం అమల్లోకి వస్తే భూ యజమానులకు పూర్తి రక్షణ లభిస్తుందని న్యాయవాదులు సైతం స్పష్టం చేస్తున్నారు. ఈ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌తో భూ యజమానులకు జరిగే మేలేంటి? ప్రతి పక్షాల ప్రచారంలో నిజమెంత? న్యాయవాదులు ఏం చెబుతున్నారో? చూద్దాం..

పక్కా భూ హక్కులు కల్పించడానికే చట్టం

జిల్లాలో వ్యవసాయ, వ్యవసాయేతర భూమితో పాటు ఇంకా చాలా రకాల భూములు ఉన్నాయి. అయితే వాటికి సంబంధించి పదుల సంఖ్యలో రికార్డులు ఉన్నాయి. అవి కూడా ఎప్పుడో బ్రిటిష్ కాలానికి సంబంధించినవి. గ్రామాల్లో భూ వివాదాలు చోటు చేసుకుంటే.. 90 శాతం మంది ప్రజలు వాటిని స్థానికంగానే పరిష్కరించుకుంటారు. ఎందుకంటే భూ వివాద కేసులపై కోర్టుకు వెళ్తే ఏళ్ల తరబడి న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సి వస్తుందని భయం. ఆ లోపు ఆ భూమి ఎవరికీ హక్కు లేకుండా.. ఉన్న ఆస్తులు అమ్ముకోవాల్సి వస్తుందని భావిస్తుంటారు. సరైన రికార్డు లేకపోవడం, ఉన్న రికార్డులు తప్పుల తడకలుగా ఉండడంతో కోర్టులో ఏళ్ల తరబడి కేసులు సాగుతున్నాయి. వాటిని పరిష్కరించి భూ యజమానికి ఆ భూమిపై పక్కా యాజమాన్యపు హక్కు కల్పించి, వారి వారసులకు భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయడమే ఈ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ముఖ్య ఉద్దేశం. అలాగే అసలు ఎంత భూమి సాగులో ఉంది? వ్యవసాయేతర భూమి ఎంత ఉంది? ఎవరి ఆధీనంలో ఉంది? అనే విషయాలు టైటిల్ రిజిస్టర్‌లో నమోదు చేస్తారు.

భూ యజమానులకు భరోసా

- ప్రస్తుతం ఉన్న రికార్డుల్లో భూమి మన పేరున **ఉన్నా..** వేరే వ్యక్తులు ఆ భూమి తమదేనని అప్పీల్ చేసు**కునే అవ**కాశం ఉంది. కానీ, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అమ**ల్లోకి వస్తే** భూమి యజమానులకు అలాంటి తలనొప్పి **ఉండదు.**
- ఎవరు పడితే వారు.. ఇది నా భూమి అని **యాజమా**నులపై కేసులు వేసే అవకాశం ఉండదు.
- భూముల లెక్కలు తేల్చిన తర్వాత.. ఎలా**ంటి వివాదం** లేని భూములను టైటిల్ రిజిస్టర్‌లో నమోదు **చేస్తారు.**
- వివాదాల్లో ఉన్న భూమి వివరాలను ఓ ప్ర**త్యేక రిజిస్టర్‌లో** పొందుపరుస్తారు.
- ఆ వివాదాలను పరిష్కరించేందుకు జిల్లా స్థా**యిలో ఒక ట్రిబ్యునల్**, రాష్ట్ర స్థాయిలో మరో ట్రిబ్యునల్‌ను ఏర్పా**టు చేస్తారు.**
- రాష్ట్ర ట్రిబ్యునల్ తీర్పు మీద అభ్యంతరాలు **ఉంటే హైకోర్టును** కూడా ఆశ్రయించే అవకాశం కల్పిస్తోంది ఈ ల్యా**ండ్ టైటిలింగ్ యాక్ట్.**
- ఈ చట్టం ప్రకారం భూ యజమానిని ఒకసారి **నిర్ధారిస్తే ఆదే ఫైనల్** అవుతుంది.
- భవిష్యత్తులో అధికార బలంతో, రాజకీయ **నాయకుల అండతో** ఎవరూ కూడా భూమిని కబ్జా చేసే అవకాశం **కానీ, భూమి తమదే అని** కోర్టుకు వెళ్లే పరిస్థితి కానీ ఉండదు.

90 శాతం భూ వివాదాలకు చెక్

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ ల్యాండ్ టైట్లింగ్ చట్టంతో భూ యజమానులకు **భరోసా దక్కనుందని న్యాయ నిపుణు**లు తేల్చి చెబుతున్నారు. ఈ చట్టం అమలైతే భూ వివాదాలు 90 **శాతం మేర కనుమరుగవుతాయని** అంటున్నారు. టైటిల్ రిజిస్టర్‌లో నమోదైన వివరాలకు ప్రభుత్వం **పూర్తి బాధ్యత వహిస్తుంది. ప్రస్తుతం రికా**ర్డులో ఉన్న వివరాలకు ప్రభుత్వ గ్యారెంటీ లేదు. 1బీలో ఉన్నా, **అడంగల్‌లో ఉన్నా, ఆర్‌ఎస్‌ఆర్‌**లో ఉన్నా ప్రభుత్వ గ్యారెంటీ ఉండదు. సుప్రీంకోర్టు ఇచ్చిన పలు **తీర్పుల్లో.. రెవెన్యూ రికార్డుల్లో పేరున్నం**త మాత్రాన అతను భూ యజమాని కాదని, రెవెన్యూ రికార్డులు **యాజమాన్య హక్కులకు సాక్ష్యంగా** పనికి రావని స్పష్టం చేసింది. టైట్లింగ్ చట్టం కింద రూపొందిన **రిజిస్టర్ ప్రకారం ప్రిజం**ప్టివ్ రికార్డు వ్యవస్థ స్థానంలో టైటిల్ గ్యారెంటీ వ్యవస్థ వస్తుంది.

భూ యజమానులకు బీమా

ఒకసారి టైటిల్ రిజిస్టర్‌లో పేరు వచ్చిన తర్వాత ఏదైనా నష్టం జరిగిందని భూ యజమాని **నిరూపించుకోగలిగితే బీమా సైతం ఇస్తారు. భూమి హక్కు**లకు ఇబ్బంది కలిగితే టైటిల్ ఇన్సూరెన్స్ **ఇవ్వాలని చట్టంలో స్పష్టంగా తెలిపారు. పైగా భూ**ముల రిజిస్ట్రేషన్ జరుగుతున్నప్పుడే టైటిల్ **వెరిఫికేషన్ నిర్వహిస్తారు. అమ్మేవాడికి టై**టిల్ ఉంటేనే కొనేవాడికి వస్తుంది. దీనివల్ల **మోసం జరగడానికి వీలు లేకుండా పోతుంది.** భూ యజమానులకు పూర్తి రక్షణ కల్పించే **ఇంత పకడ్బందీ చట్టంపై జరుగు**తున్న ప్రచారాన్ని న్యాయ నిపుణులు కూడా తప్పుపడుతున్నారు.

ప్రజాభిప్రాయ సేకరణ తర్వాతే అమలు

ఈ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ను అన్ని గ్రామాల్లో ప్రజాభిప్రాయ సేకరణ **చేపట్టనున్నారు. ఈ విషయాన్ని ఇప్ప**టికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, **మంత్రులు అనేక దఫాలుగా** తేల్చి చెప్పారు. ప్రస్తుతం సమగ్ర భూ సర్వే **పూర్తయిన గ్రామాల్లో ప్రజాభిప్రా**య సేకరణ చేపట్టి.. అందులో ఎటువంటి **అభ్యంతరాలు లేవని నిర్ధారించిన** తరువాతే.. ఆ గ్రామస్తుల నిర్ణయం మేరకు **ఆ గ్రామాన్ని చట్ట పరిధిలోకి తీసుకురా**వాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. **అయినప్పటికీ చంద్రబాబు, ప**చ్చ పత్రికలు, మీడియా ఈ చట్టంపై ప్రజల్లో **గందరగోళం సృష్టిస్తున్నాయి. రాజకీ**య లబ్ధి కోసం ప్రజలను భయభ్రాంతులకు **గురి చేసి అధికారంలోకి** రావాలని కుటిల ప్రయత్నాలు చేస్తున్నాయి.

ఒకే టైటిల్ రిజిస్టర్

భూమి హక్కులకు సంబంధించి ప్రస్తుతం 30కి పైగా రికార్డులున్నాయి. గ్రామ స్థాయిలో 1బీ, అసైన్‌మెంట్, ఇనాం వంటి 11 రిజిస్టర్లు ఉన్నాయి. కలెక్టర్ కార్యాలయంలో కొన్ని, సర్వే కార్యాలయంలో మరికొన్ని, సబ్ రిజిస్ట్రార్, పంచాయతీ, మున్సిపాలిటీ కార్యాలయాల్లో భూములకు సంబంధించి వివిధ రికార్డులను నిర్వహిస్తున్నారు. అటవీ, దేవదాయ, వక్ఫ్ వంటి పలు శాఖల్లోనూ భూముల రికార్డులు ఉన్నాయి. ఇన్ని రికార్డులు ఉన్నా, చట్టపరంగా ఏదీ కూడా తుది రికార్డు కాదు. ఈ రికార్డుల్లో పేరున్నా.. వేరే వాళ్లు అది తనదని అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది. భూ యజమానికి తన భూమి తనదనే పూర్తి భరోసా లేదు. ఈ సమస్యకు కొత్త చట్టంలో చక్కని పరిష్కారం చూపనుంది ప్రభుత్వం. వాస్తవానికి ఏపీ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అమలైతే అన్ని రకాల భూముల రికార్డుల స్థానంలో ఒకే ఒక టైటిల్ రిజిస్టర్ రానుంది. వ్యవసాయ భూమి, వ్యవసాయేతర భూమితో పాటు ఆ భూమి ఏ శాఖ పరిధిలోనిదైనా, ఏ వ్యక్తిదైనా, ఏ భూమైనా సరే దాని హక్కుదారు ఎవరనేది.. ఒకే రిజిస్టర్‌లో నమోదు చేస్తారు. ఇప్పటివరకు వేర్వేరు రికార్డుల్లో ఉన్న పేర్లలో వ్యత్యాసాలు, తేడాలు, తప్పులు, ఇతర సమస్యలన్నీ కొత్త చట్టం ద్వారా పరిష్కారమవుతాయి. ఎటువంటి అభ్యంతరాలు లేని పేర్లే టైటిల్ రిజిస్టర్‌లో ఉంటాయి.

కేంద్ర ప్రభుత్వ సూచనలతో చట్టం

నీతి ఆయోగ్ ప్రతిపాదనతో ల్యాండ్ టైటిల్ యాక్ట్ తెరపైకి వచ్చింది. ఈ చట్టం తేవాలని అన్ని రాష్ట్రాలకూ చాలా ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు చేస్తూ వచ్చింది. కేంద్రం సూచనలతో ఈ చట్టం రూపుదిద్దుకున్నా.. ఇంకా పూర్తిస్థాయిలో అమలు చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చించి ఆమోదం కోసం కేంద్రానికి పంపించింది. అయితే కేంద్రం పలు సందేహాలను లేవనెత్తగా వాటిని రాష్ట్ర ప్రభుత్వం నివృత్తి చేసి మరోసారి కేంద్రం ఆమోదానికి పంపించింది.

చట్టం గురించి తెలుసుకుని మాట్లాడాలి



ప్రజల దగ్గర మాట్లాడే ముందు చట్టం పూర్వాపరాలు తెలుసుకోవాలి. భూ పరిరక్షణ చట్టం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నీతి ఆయోగ్ ప్రతిపాదించింది. రైతుల భూముల హక్కులు, భూ హక్కు పత్రాలు ప్రభుత్వం చేతికి వెళ్లిపోతాయన్నది తప్పుడు ప్రచారం. ఈ చట్టం ద్వారా భూ వివాదాలకు అవకాశం ఉండదు. భూ యజమానులకు భరోసా ఉంటుంది. ప్రస్తుతం ఈ చట్టం అమలులో లేదు. అమలుకు కనీసం మూడేళ్ల సమయం పట్టే అవకాశముంది.

– సిస్లా శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాది

చంద్రబాబు వ్యాఖ్యలు చట్ట విరుద్ధం



చట్టంగా రూపొందించకముందే చంద్రబాబు వ్యాఖ్యలు చట్ట విరుద్ధం. అసలు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ఇంకా అమల్లోకే రాలేదు. ఎవరి భూ హక్కు పత్రాలు ప్రభుత్వ ఆధీనంలో ఉంచుకోవడం జరగదు. చట్ట పరిధిలో లేని అంశాలపై మాట్లాడుతున్న వ్యక్తులు వాస్తవాలను తెలుసుకోవాలి. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో గందరగోళం సృష్టించ కూడదు. రిజిస్ట్రేషన్ పత్రాలు ప్రభుత్వం దగ్గర ఉంటాయంటే ఎవరూ నమ్మరు.

– రాచకొండ ఉమా శాస్త్రి, సీనియర్ న్యాయవాది

ఇది ముసాయిదా మాత్రమే..



ఈ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ కేంద్రం ప్రతిపాదించింది. ఇంకా చట్ట రూపం దాల్చలేదు. కేవలం ముసాయిదా మాత్రమే సిద్ధమైంది. ఈ చట్టంపై పలువురు చేస్తున్న వ్యాఖ్యలు పూర్తి అసత్యాలు. కనీస పరిజ్ఞానం లేకుండా మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. భూములను కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రిజిస్ట్రేషన్ పత్రాలు భూ యజమానుల వద్దే ఉంటాయి. ఈ చట్టంతో వివాదాలు లేని భూ హక్కులు లభిస్తాయి.

– టి.ఎస్.డి.శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది

ప్రజల కోసమే..



ఈ చట్టం నూటికి నూరు శాతం ప్రజల కోసం పనిచేసేది. ఎందరో మేధావులు, న్యాయ నిపుణులు పర్యవేక్షణలో ఈ చట్టం వచ్చింది. ఈ చట్ట పరిధిలోని కేసులు విచారణకు జిల్లా స్థాయిలో ప్రత్యేక ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేస్తారు. పూర్తిస్థాయిలో పనిచేయడానికి కనీసం మూడు నాలుగేళ్లు పడుతుంది. ఈ చట్టం ముఖ్య ఉద్దేశం ఒక పేద వ్యక్తి తన భూహక్కును పరిరక్షించుకోవడం. ఇందుకు ప్రభుత్వం సహకారం అందిస్తుంది.

– ఆళ్ల రమణమూర్తి, ప్రముఖ న్యాయవాది, భూ సవరణ చట్టం నిపుణులు

సవరణకు ట్రిబ్యునల్స్ ఏర్పాటు



ఈ చట్టం శత శాతం ప్రజల మేలుకోరేదే.. ఇందులో ఏ విధమైన దాపరికం లేదు. ప్రతిపక్షాల వ్యాఖ్యలు అవాస్తవాలు. ప్రజల భూములను తీసుకునే హక్కు ఎవరికీ లేదు. ఏవైనా అవకతవకలు కానీ మార్పులు కానీ ఉంటే సవరించుకునేందుకు ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తారు. ప్రతి వ్యక్తి తమ అభ్యంతరాలను ప్రభుత్వానికి నివేదించుకోవచ్చు. గతంలో భూ కబ్జాలు జరిగితే సన్న కారు పేద మధ్య తరగతి వారు ఏమి చేయలేకపోయారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ వల్ల ఎటువంటి సమస్యలు తలెత్తవు.

– జి.ప్రేమసాయి, ప్రముఖ న్యాయవాది

భూసమస్యలకు శాశ్వత పరిష్కారం



దేశంలో వందేళ్ల క్రితం చేసిన సర్వే ఆధారంగానే ఈ రోజుకూ భూముల యాజమాన్య హక్కులు నిర్ధారిస్తున్నారు. ఈ క్రమంలో అనేక సమస్యలు తలెత్తి కోర్టుల్లో లక్షలకొద్దీ వ్యాజ్యాలు పెండింగ్‌లో ఉన్నాయి. రైతులు కోర్టు కేసులతో ఆర్థికంగా చితికిపోతున్నారు. వారందరికీ మంచి చేయాలన్న ఆలోచనతోనే ప్రభుత్వం రీసర్వే చేపట్టి భూ హక్కుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తోంది. ఈ చట్టం అమల్లోకి వస్తే శతశాతం భూ సమస్యలను అధిగ**మించవచ్చు.**

– కె.సాయిరాం, ప్రముఖ న్యాయవాది, అనకాపల్లి

కోర్టుకెళ్లే అవకాశం కల్పించాలి



పాత భూ రికార్డుల స్థానంలో భూమిపై హక్కులు గల వారి పేరుతో కొత్త రికార్డులను మంజూరు చేసి ఎటువంటి సమస్య వచ్చినా ప్రభుత్వమే భరోసా తీసుకోవడం ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. ఇది భూహక్కుదారులకు ఎంతో మేలు చేస్తుంది. విప్లవాత్మకమైన నిర్ణయం. అయితే బాధితులు న్యాయం కోసం వారికి అవకాశం ఉన్న కోర్టులో కేసు వేసుకునే సౌకర్యం కల్పించాలి. అప్పుడే పొరపాట్లు సరిదిద్దుకునే అవ**కాశం ఏర్పడుతుంది.**


–ఎ.ఎస్.వి.వి.సత్యనారాయణ, సీనియర్ న్యాయవాది, అనకాపల్లి

ఎన్నో ప్రయోజనాలు



ఏదైనా స్థిరాస్తిపై వివాదం వస్తే కింది స్థాయి కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు 20 నుంచి 30 సంవత్సరాలు తిరగాల్సి వస్తోంది. న్యాయం జరిగేసరికి ఒక తరం భూయజమానులు వృద్ధులు కావడం, కొందరు మరణించడం జరుగుతోంది. తాజా చట్టంతో ప్రజలకు భూమిపై సంపూర్ణ హక్కులు త్వరితగతిన దక్కుతాయి. రకరకాల రికార్డులు కాకుండా ఒకే రెవెన్యూ రికార్డు ఉంటుంది. ఈ తరహా సమస్యలన్నింటికీ పరిష్కారం లభిస్తుంది.

– ఎస్.వి.ఎ.ప్రసాద్, సీనియర్ న్యాయవాది, యలమంచిలి



తస్మాత్.. జాగ్రత్త!

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోలింగ్‌కు సమయం ఆసన్నమైంది. ఇప్పటి వరకూ ప్రచారంలో మునిగి తేలిన అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది. అందులోనూ తొలిసారి బరిలోకి దిగుతున్న అభ్యర్థులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. అయితే, అభ్యర్థులు పోలింగ్ సమయంలో ఏ నిబంధనలు పాటించాలి, అధికారులతో ఎలా మెలగాలి, ఓటర్ల పట్ల ఎలా వ్యవహరించాలి, నిఘా నేత్రాలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండటంతో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. పోలింగ్ సరళి ఎలా ఉంటుంది.. తదితర అంశాల సమాచారం మీ కోసం...

– సాక్షి, విశాఖపట్నం

పార్టీ కండువాలకు అనుమతి లేదు..



అభ్యర్థులు పార్టీ లేదా ఎన్నికల గుర్తుల బ్యాడ్జీలు పెట్టుకుని పోలింగ్ కేంద్రంలోకి వెళ్లేందుకు వీలు లేదు. కండువాలు, బ్యాడ్జీలతో లోపలికి వస్తే ఎన్నికల నియమావళిని అతిక్రమించినట్లుగా భావించి చర్యలు తీసుకుంటారు. అభ్యర్థులకు సంబంధించిన పోలింగ్ ఏజెంట్లకు పాస్‌లు జారీ చేస్తారు. ఆ పాస్‌ల ఆధారంగా పోలింగ్ కేంద్రంలోకి వెళ్లి పోలింగ్ సరళి, పోలింగ్ శాతం తెలుసుకోవచ్చు.

గుర్తింపుకార్డు తప్పనిసరి..



పోలింగ్ కేంద్రానికి వెళ్లే ముందు ఏదైనా గుర్తింపు కార్డు తీసుకెళ్లాలి. ఓటర్ కార్డు లేకపోతే ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, పాస్‌బుక్ (బ్యాంకు /పోస్టాఫీసు వారు ఫొటోతో జారీ చేసినవి), హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు (కార్మిక మంత్రిత్వశాఖ జారీ చేసింది), డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, స్మార్ట్ కార్డు(కార్మిక మంత్రిత్వశాఖ జారీ చేసింది), పాస్ పోర్ట్, ఫొటో కలిగిన పెన్షన్ డాక్యుమెంట్, సర్వీస్ ఐడీ కార్డు, (కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ/ పీఎస్‌యూలు/ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసినవి), ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డు, యూనిక్ డిసేబిలిటీ ఐడీ కార్డుల్లో ఏదో ఒక దానితో ఓటు వేయవచ్చని కలెక్టర్ మల్లికార్జున సూచించారు. ఓటర్ స్లిప్పులు గుర్తింపు కార్డులు కాదని స్పష్టం చేసింది. అవి కేవలం పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ నంబర్ తెలుసుకునేందుకు మాత్రమే ఉపయోగపడతాయి.

దురుసుగా ప్రవర్తిస్తే...



ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులతో జాగ్రత్తగా ఉండాలి. దురుసుగా ప్రవర్తించరాదు. పోలింగ్ కేంద్రంలోకి చొచ్చుకుపోయి ఓటు వేయకుండా ఓటర్లను అడ్డుకోవడం వంటి చర్యలకు పాల్పడితే కేసుల్లో ఇరుక్కోక తప్పదు. శృతిమించితే ఆరు నెలలు జైలు, రూ. రెండు వేలు జరిమానా కూడా విధిస్తారు. ప్రతి ఎన్నికలోనూ కేసు నమోదవుతుంది.

గొడవ పడితే ఇబ్బందే..



ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సహనం అవసరం. ఇది కోల్పోతే మూల్యం చెల్లించాల్సిందే. ప్రత్యర్థులు ఎంత రెచ్చగొట్టినా ఓపికతో ఉండడం, గెలుపు ఓటములు ఎలా ఉన్నా శాంతంగా లేకుంటే చిక్కులు తప్పవు. ప్రత్యర్థుల అనధికార కార్యక్రమాలను అధికారుల దృష్టికి తీసుకురావాలే తప్ప నేరుగా గొడవ పడకూడదు.

ఎండతో జాగ్రత్త..

- పోలింగ్ కేంద్రానికి వెళ్లే ముందు తగినంత మంచి నీరు లేదా ఇతర ద్రవ పదార్థాలు తీసుకోవాలి.
- తప్పకుండా గొడుగు, స్కార్ఫ్, టోపీ వంటివి ఉపయోగించాలి.
- గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, గుండె పోటు/అధిక రక్తపోటు వంటి వివిధ అనారోగ్య సమస్యలు ఉన్న వారు ఉదయం 10 గంటల్లోపు లేదా సాయంత్రం 3 గంటల తర్వాత పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేసేలా ప్రణాళిక వేసుకోవాలి.

బూత్ క్యాప్చరింగ్‌కు పాల్పడితే జైలే..


సాధారణ ఎన్నికల్లో పోలింగ్ కేం**ద్రం లేదా** పోలింగ్ సంబంధిత స్థలంలో బలవంతంగా బ్యాలెట్ పేపర్లు, ఓటింగ్ యంత్రాలను చేజిక్కించుకుని స్వాభావిక ఓటింగ్ ప్రక్రియకు అంతరాయం కలిగించడాన్ని బూత్ క్యాప్చరింగ్ నేరంగా పరిగణిస్తారు. అలాగే ఓటర్లను తమ ఓటు హక్కును వినియోగించకుండా అడ్డుకోవడం, బెదిరించడం, లెక్కింపు కేంద్రంలో ఓటింగ్ యంత్రాలను ఎత్తుకుపోవడం, ప్రభుత్వ ఉద్యోగి ఈ పనులను ప్రోత్సహించినా, ఒక అభ్యర్థి గెలుపు కోసం ప్రయత్నించినా కాగ్నిజబుల్ నేరంగా పరిగణిస్తారు. బూత్ క్యాప్చరింగ్‌కు పాల్పడిన వ్యక్తి లేదా వ్యక్తులకు ఏడాది నుంచి మూడేళ్ల జైలు శిక్ష, జరిమానా విధించబడుతుంది. ప్రభుత్వ ఉద్యోగి బూత్ క్యాప్చరింగ్‌కు పాల్పడితే మూడు నుంచి ఐదేళ్ల జైలు శిక్ష, జరిమానా విధించబడుతుంది.

ఓటర్లను తరలించడం నేరమే...



పోలింగ్ రోజున ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు వాహనాల్లో తరలించడం కూడా ఎన్నికల నియమావళి ప్రకారం నేరమే. పోలింగ్ రోజున దూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను ఆటోలు, కార్లు, ద్విచక్ర వాహనాలపై తరలించి ఓటు తమకు అనుకూలంగా వేయించుకోవాలని ప్రయత్నిస్తారు. ఓటర్లు స్వచ్ఛందంగా ఓటు వేయడానికి రావాలే తప్ప ప్రలోభాలకు గురి చేయరాదు. ఆధారాలతో ఫిర్యాదు చేస్తే అధికారులు కేసు నమోదుచేస్తారు.

పోలింగ్ కేంద్రంలోకి వీరికే అనుమతి



- ప్రిసైడింగ్ అధికారి ఒకసారి ఎంత మంది ఓటర్లను పోలింగ్ బూత్‌లోకి అనుమతిస్తే వారు మాత్రమే లోపలికి రావాల్సి ఉంటుంది.
- పోలింగ్ అధికారులు, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి పోలింగ్ కేంద్రంలోకి అనుమతి ఉంటుంది.
- ఎన్నికల సంఘం అనుమతించిన వ్యక్తులు పోలింగ్ కేంద్రంలోకి వెళ్లవచ్చు.
- అభ్యర్థులు, వారి ఏజెంట్లు, పోలింగ్ ఏజెంట్లు సంబంధిత గుర్తింపు పత్రాలతో పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించవచ్చు.
- ఓటేయడానికి వచ్చినవారి పిల్లలు, అంధులు, వృద్ధులకు తోడుగా వచ్చినవారు, లేదంటే ఎన్నికల అధికారి సూచించిన సహాయకులు..
- రిటర్నింగ్ అధికారి, ప్రిసైడింగ్ అధికారి ప్రత్యేక పరిస్థితుల్లో నియమించిన వ్యక్తులు మాత్రమే పోలింగ్ రోజు కేంద్రంలోకి వెళ్లే అవకాశం ఉంటుంది.
- పై నిబంధనలు అతిక్రమించిన వారిపై అధికారులు చట్టప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.